# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించండి: ఎంపీ నామా




మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

చింతకాని, అక్టోబర్ 19: మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలకు పార్టీ ని గెలిపించాలని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు. పోరాడి తెచ్చుకున్న రాష్ర్టాన్ని కేసీఆర్ అన్ని రంగాల్లో ముందంజలో నిలిపారన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ఏళ్ల తరబడి నానుతున్న భూప్రక్షాళన, దళారీ వ్యవస్థ, భూసమస్యలకు పరిష్కారం చూపింది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ప్రతిపక్షాలు సైతం ముక్కున వేలు వేసుకోనే విధంగా రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పదికి పది నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పేదలకు నెల నెలా సన్నబియ్యం అందుతాయన్నారు. రూ.15 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుందన్నారు. ప్రతి వ్యక్తికి కేసీఆర్ బీమా ఉంటుందన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌లో 15 కుటుంబాలు చేరిక**

చింతకాని, అక్టోబర్ 19: మండలంలోని కోమట్ల గూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 15 కుటుంబాలు జడ్పీచైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి లింగాల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అనేక పథకాలు అమలుచేస్తున్నారని, గ్రామాల్లో దళితబంధు అమలుతో దళితుల జీవితాల్లో ఊహించని మార్పులు వచ్చాయన్నారు. దేశానికే తలమానికంగా రాష్ర్టాన్ని అభివృద్ధి చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమం చూసి తట్టుకోలేక అధికార పార్టీపై కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వారికి జిల్లాలో, మధిరలో స్థానం లేదని అన్నారు. కలిసికట్టుగా పార్టీకోసం కృషిచేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిరలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు ఎంపీ నామా నివాళి



వెంకటేశ్వర్లు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, నాయకులు

చింతకాని, అక్టోబర్ 19: మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు (65) దశదిన కర్మకు ఎంపీ నామా నాగేశ్వరరావు, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు గురువారం హాజరై వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఎంపీ మాట్లాడుతూ గ్రామంలో వెంకటేశ్వర్లు గ్రామీణ వైద్యునిగా 55 సంవత్సరాలుగా పాతర్లపాడు, పరిసర గ్రామాల ప్రజలకు సేవ చేశారన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు, ప్రజాప్రతినిధులు కాంండ్ర పిచ్చయ్య, నల్లమోతు శేషగిరిరావు, పెంట్యాల పుల్లయ్య, కోపూరి పూర్ణయ్య, గురజాల హనుమంతరావు, మంకెన రమేశ్, బొడ్డు వెంకట్రామారావు, తాళ్లూరి బాలాజీ, సామినేని అప్పారావు, సామినేని రామారావు, మండెపూడి కృష్ణయ్య, తేలుకుంట్ల శ్రీనివాసరావు, బండి రామారావు, గ్రామస్తులు ఉన్నారు.

## కాంగ్రెస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి




మాట్లాడుతున్న పంబి సాంబశివరావు

ఎర్రుపాలెం, అక్టోబర్19: మండలంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ చేస్తున్న అసత్య ప్రచారాలను బీఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారి అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. మధిర ఎమ్మెల్యే అభ్యర్థి కమల్‌రాజును గెలిపించాలని కోరారు.

## డీసీసీబీ ఉపాధ్యక్ష పదవికి దొండపాటి రాజీనామా

మధిరరూరల్, అక్టోబర్ 19: మండలంలోని ఖమ్మంపాడు గ్రామానికి చెందిన దొండపాటి వెంకటేశ్వరరావు డీసీసీబీ ఉపాధ్యక్ష పదవికి గురువారం రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీఈవో, డీపీవోకు అందజేశారు. ఆయనతో పాటు ఖమ్మంపాడు సర్పంచ్ దొండపాటి రుక్మిణమ్మ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం

మధిర, అక్టోబర్19: బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం శుక్రవారం పట్టణంలోని వర్తకసంఘం కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి తాళ్లూరి హరీశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ హాజరవుతారని, నియోజకవర్గంలోని సోషల్‌మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## ముదిగొండ డీటీగా రహమాన్



ముదిగొండ, అక్టోబర్ 19: ముదిగొండ డిప్యూటీ తహసీల్దార్‌గా సయ్యద్ రహమాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీటీగా పనిచేస్తున్న డేవిడ్ కరుణాకర్ ఎన్నికల విధుల్లో భాగంగా మధిర తహసీల్దార్ కార్యాలయానికి డీటీగా వెళ్లారు. మైనారిటీ శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రహమాన్‌ను డీటీగా నియమించారు.

# సర్టిఫికెట్లు సకాలంలో అందజేయాలి



మాట్లాడుతున్న దివ్వెల వీరయ్య

ఎర్రుపాలెం, అక్టోబర్19: విద్యార్థులకు తహసీల్దార్ కార్యాలయం నుంచి జారీ చేసిన సర్టిఫికెట్లు ఆలస్యం లేకుండా సకాలంలో అందజేయాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య అన్నారు. గురువారం ఎర్రుపాలెంలో విలేకరులతో మాట్లాడారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ డిప్యూటేషన్‌పై హైదరాబాద్‌లో పనిచేస్తుండడంతో ఇక్కడ టీడీ లేకపోవడం తో విద్యార్థులకు, ప్రజలకు అవసరమైన సర్టిఫికె ట్లు సమయానికి జారీ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డీటీని నియమించాలని కోరారు. సమావేశంలో యరమల శ్రీనివాసరెడ్డి, సగ్గుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఆర్డీవో

ఎర్రుపాలెం, అక్టోబర్19: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం ఎన్నికల అధికారి(ఆర్డీవో) జీ గణేశ్, వైరా ఏసీపీ రెహమాన్‌తో కలిసి పరిశీలించారు. బీమవరం, అయ్యవారి గూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల అధికారులకు పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం ఉషా శారద, ఎస్సై ఎం సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

# గజలక్ష్మీదేవీ అవతారంలో అమ్మవారు





ముదిగొండ: వల్లబిలో పూజలు చేస్తున్న భక్తులు, ఎర్రుపాలెం: కుంకుమపూజ చేస్తున్న మహిళలు, చింతకాని: నాగులవంచలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

మధిర, అక్టోబర్19: పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 5వ రోజు దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు శ్రీగజలక్ష్మీ దేవీ అవతారంలో దర్శనమివ్వగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు శ్రీమాన్‌శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**ధనలక్ష్మి అవతారంలో..**

ముదిగొండ, అక్టోబర్ 19: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అయిదవ రోజు ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పలు గ్రామాల్లో డబ్బులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వల్లభి కొండదడరామస్వామి ఆలయంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మహాచండీదేవీ అవతారంలో..**

ఎర్రుపాలెం, అక్టోబర్19: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్రీమహాచండీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గోపూజ, మహాచండీదేవీకి ప్రత్యేక పూజలు, అలివేలు మంగమ్మ ఆలయం వద్ద సామూహిక కుంకుమార్చన సహిత లలిత సహస్ర నామ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉపప్రధాన అర్చకులుడు ఉప్పల విజయదేవశర్మ, ముఖ్యఅర్చకుడు మురళీమోహన్‌శర్మ, అర్చకుడు రాజీవ్‌శర్మ, వేదపండితులు, ఆలయ పర్యవేక్షకురాలు కే విజయకుమారి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**అన్నపూర్ణాదేవి అవతారంలో..**

చింతకాని, అక్టోబర్ 19: మండలంలోని నాగులవంచ గ్రామంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవీ అవతారంలో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు, మాలధారులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో వాడవాడలా కొలువుదీరిన దుర్గామాత అమ్మవారికి భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



బతుకమ్మ ఆడుతున్న అధికారులు, మహిళలు

చింతకాని, అక్టోబర్ 19: తెలంగాణ ప్రాంత సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తున్నదని తహసీల్దార్ ఎన్ రమేశ్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. . కార్యక్రమంలో ఐకేపీ, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.